ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 22.03.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశంలో అత్యధిక కాలం నుంచి ప్రభుత్వ అధినేతగా సేవలందిస్తోన్న నాయకుడిగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ అరుదైన రికార్డు సృష్టించారు.

2. రాష్ట్రాలకు ఇచ్చే వాణిజ్య LPG కోటాను ప్రభుత్వం మరో 20 శాతం పెంచుతూ ఆమోదం తెలిపింది.

3. బీహార్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ప్రధానమంత్రి ఆ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

4. పశ్చిమ ఆసియాలోని పలు దేశాల్లో కీలక మౌలిక సదుపాయాలపై ఇరాన్ జరుపుతున్న దాడులను తక్షణమే నిలిపివేయాలని జి7 దేశాలు సూచించాయి.

**PM MODI - HEAD OF GOVT**

భారత రాజకీయాల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఒక అరుదైన, చారిత్రాత్మక మైలురాయిని అధిగమించారు. దేశంలో అత్యధిక కాలం పాటు ఎన్నికైన ప్రభుత్వ అధినేతగా సేవలందించిన నాయకుడిగా ఆయన రికార్డు సృష్టించారు. గతంలో సిక్కిం ముఖ్యమంత్రిగా 8 వేల 930 రోజులు పదవిలో ఉన్న పవన్ కుమార్ చామ్లింగ్ పేరిట ఉన్న రికార్డును మోదీ తాజాగా అధిగమించారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా, భారత ప్రధానమంత్రిగా ఆయన చేసిన మొత్తం సేవలు నేటికి 8 వేల 931 రోజులకు చేరుకున్నాయి. దీంతో ఆయన తన నాయకత్వ బాధ్యతల్లో

25వ సంవత్సరంలోకి అడుగుపెట్టారు. నరేంద్రమోదీ అక్టోబర్ 7, 2001న మొదటిసారిగా గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి, మే 21, 2014 వరకు సుమారు 13 ఏళ్లకు పైగా ఆ పదవిలో కొనసాగారు. అనంతరం మే 26, 2014న భారత 14వ ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. 2014, 2019, 2024 ఎన్నికలలో వరుసగా మూడుసార్లు విజయం సాధించడం ద్వారా తన రాజకీయ ప్రాబల్యాన్ని చాటుకున్నారు. రాజకీయంగానే కాకుండా డిజిటల్ రంగంలో కూడా మోదీ ప్రపంచ నేతలలో అగ్రస్థానంలో కొనసాగుతున్నారు. ఈ నెలలోనే ఆయన యూట్యూబ్ ఛానెల్ సబ్‌స్క్రైబర్లు 30 మిలియన్ల మార్కును దాటి, తద్వారా ప్రపంచవ్యాప్తంగా అత్యధిక ఫాలోయింగ్ ఉన్న నేతగా నిలిచారు. అలాగే ఇన్‌స్టాగ్రామ్‌లో 100 మిలియన్ల ఫాలోవర్లను దాటిన మొదటి ప్రపంచ నాయకుడిగా రికార్డు సృష్టించారు. ప్రస్తుతం ఆయనకు ఇన్‌స్టాగ్రామ్‌లో 101 మిలియన్లు, ఎక్స్ వేదికపై 106.4 మిలియన్ల ఫాలోవర్లు ఉన్నారు.

**NSD**

**MORN. GOVT-LPG**

రాష్ట్రాలకు ఇచ్చే వాణిజ్య **LPG** కోటాను ప్రభుత్వం మరో 20 శాతం పెంచుతూ ఆమోదం తెలిపింది. PNG విస్తరణ కోసం చేసే సంస్కరణల ఆధారంగా ఇచ్చే 10 శాతంతో కలిపి, మొత్తం కేటాయింపులు ఇప్పుడు 50 శాతానికి చేరుకున్నాయి. ఈ అదనపు సరఫరాలో రెస్టారెంట్లు, ధాబాలు, హోటళ్లు, పారిశ్రామిక క్యాంటీన్లు, డైరీ పరిశ్రమలు, ప్రభుత్వ లేదా స్థానిక సంస్థలు నడిపే సబ్సిడీ క్యాంటీన్లకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ కార్యదర్శి నీరజ్ మిట్టల్ అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు లేఖ రాస్తూ, ఈ కొత్త కేటాయింపులు రేపటి నుండి అమలులోకి వస్తాయని స్పష్టం చేశారు. అయితే, ఈ 50 శాతం కేటాయింపుల నుండి ప్రయోజనం పొందాలంటే వాణిజ్య, పారిశ్రామిక వినియోగదారులు తప్పనిసరిగా ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల వద్ద నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. మరోవైపు, పశ్చిమ ఆసియాలో నెలకొన్న ఉద్రిక్తతల దృష్ట్యా ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, దేశంలో పెట్రోల్, డీజిల్, ఎల్‌పిజి కొరత లేదని ప్రభుత్వం హామీ ఇచ్చింది.

**NSD**

**KERALAM ELECTIONS**

కేరళం రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ పత్రాల సమర్పణ గడువు రేపటితో ముగియనుంది. మొత్తం 140 నియోజకవర్గాల్లోని అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేయడంలో, ప్రచార కార్యక్రమాల్లో బిజీగా ఉన్నారు.

**NSD**

**BJP PUDDUCHERRY**

భారతీయ జనతా పార్టీ పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల కోసం తమ పార్టీ అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేసింది. మొత్తం 10 స్థానాల్లో 9 స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేస్తూ ఢిల్లీలోని బిజెపి కేంద్ర కార్యాలయం ఈ ప్రకటన చేసింది. జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ అధ్యక్షతన జరిగిన ఉన్నత స్థాయి సమావేశం అనంతరం ఈ పేర్లను ప్రకటించారు. ఈ సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోం మంత్రి అమిత్ షా, కేంద్ర ఎన్నికల కమిటీ సభ్యులందరూ పాల్గొన్నారు. ఈ మేరకు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. పుదుచ్చేరిలో NDA కూటమిలో భాగంగా బిజెపి తన వ్యూహాన్ని వేగవంతం చేస్తోంది.

**NSD**

**DAY PREZ VP PM - BIHAR FOUNDATION DAY**

బీహార్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆ రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో స్పందిస్తూ ముర్ము... రాష్ట్ర ప్రజల అపారమైన ప్రతిభ, కష్టపడే తత్వం బీహార్ అభివృద్ధిలోనే కాకుండా దేశాభివృద్ధిలో కూడా కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ మాట్లాడుతూ... జ్ఞానానికి, సంస్కృతికి నిలయమైన ఈ చారిత్రక భూమి దేశ ప్రగతికి అమూల్యమైన సహకారాన్ని అందించిందని కొనియాడారు. భారతదేశ వారసత్వానికి బీహార్ గొప్పదనాన్ని, దైవత్వాన్ని జోడిస్తోందని, నిరంతరం కొత్త ప్రగతి పాఠాలను లిఖిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తమ సందేశంలో పేర్కొన్నారు.

**NSD**

## WORLD WATER DAY

ఈరోజు ప్రపంచ జల దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. మంచినీటి ప్రాముఖ్యతను తెలియజేస్తూ మంచినీటి వనరుల స్థిరమైన నిర్వహణ గురించి అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం మార్చి 22వ తేదీని ప్రపంచ జల దినోత్సవంగా పరిగణిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాట్లాడుతూ... ప్రతి నీటి బొట్టును సంరక్షించాలని, అత్యంత బాధ్యతాయుతంగా వినియోగించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అలాగే, నీటి సంరక్షణపై అవగాహన కల్పిస్తున్న వారిని, శాశ్వత పద్ధతుల్లో నీటిని పొదుపు చేస్తున్న వారిని, నీటి సంరక్షణ సంస్కృతిని పెంపొందిస్తున్న వారిని ఈ సందర్భంగా ప్రధానమంత్రి ప్రత్యేకంగా అభినందించారు.

**NSD**

## CBI - RELIANCE COMMUNICATIONS CASE

రిలయన్స్ కమ్యూనికేషన్స్, దాని ప్రమోటర్ అనిల్ ధీరూభాయ్ అంబానీపై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిబిఐ కేసును నమోదు చేసింది. సుమారు 2 వేల 900 కోట్ల రూపాయలకు పైగా బ్యాంకు నిధులను దుర్వినియోగం చేశారనే ఆరోపణలపై దర్యాప్తు సంస్థ ఇప్పుడు వేగంగా అడుగులు వేస్తోంది. ఈ విచారణలో భాగంగా రిలయన్స్ ఏడీఏ గ్రూప్‌కు చెందిన కీలక వ్యక్తులను ఢిల్లీలోని సిబిఐ ప్రధాన కార్యాలయానికి పిలిపించి విచారిస్తున్నారు.

**NSD**

## G7 – IRAN

పశ్చిమ ఆసియాలోని పలు దేశాల్లో కీలక మౌలిక సదుపాయాలపై ఇరాన్ జరుపుతున్న దాడులను G7 దేశాలు తీవ్రంగా ఖండించాయి. కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్, యూకే, అమెరికా విదేశాంగ మంత్రులతో పాటు ఈయూ ప్రతినిధి ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు. ఇరాన్, దాని ప్రాక్సీ గ్రూపులు చేస్తున్న దాడులను ఎదుర్కొంటున్న దేశాలకు పూర్తి మద్దతు ఇస్తామని వారు స్పష్టం చేశారు. ఇరాన్ చర్యలు కేవలం లక్షిత దేశాలనే కాకుండా ప్రాంతీయ, ప్రపంచ భద్రతకు ముప్పుగా పరిణమించాయని, తక్షణమే సైనిక కార్యకలాపాలను నిలిపివేయాలని జి7 దేశాలు హెచ్చరించాయి.

**NSD**

**IMD**

పశ్చిమ బెంగాల్, సిక్కింలోని పలు చోట్ల ఈరోజు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. పశ్చిమ బెంగాల్, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపుర, ఒడిశా, పశ్చిమ రాజస్థాన్‌లలో కూడా ఈరోజు ఇదే పరిస్థితులు ఉంటాయని ఆ శాఖ తెలిపింది. మరోవైపు కేరళ, మాహే ప్రాంతాల్లో రేపటి వరకు ఉక్కపోతతో కూడిన వేడి వాతావరణం ఉంటుందని ఐఎమ్‌డి పేర్కొంది. ఈశాన్య రాష్ట్రాల్లో వర్ష సూచన ఉన్నప్పటికీ, పశ్చిమ, దక్షిణ ప్రాంతాల్లో ఎండ తీవ్రత కొనసాగుతోంది.

**NSD**

**SHUKLA DP-I 22.03.2026**

**PM MODI - HEAD OF GOVT**

Prime Minister Narendra Modi has achieved a historic milestone in Indian politics by becoming the longest-serving head of an elected government in the country. With this, Mr Modi has surpassed Pawan Kumar Chamling, who held office as Chief Minister of Sikkim for 8,930 days. He has now completed 8,931 days as head of government, combining his tenure as Chief Minister of Gujarat and as Prime Minister, thereby entering his 25th year in a leadership role. The milestone is being seen as a rare and significant achievement, reflecting decades of uninterrupted public service and political leadership at the highest level. Over the course of his career, Mr Modi has set several notable records, including being the longest-serving Chief Minister of Gujarat and the Prime Minister with the longest prior experience as a CM. He is also the first Prime Minister of India to have been born after Independence and has secured victory in three consecutive Lok Sabha elections in 2014, 2019 and 2024, a feat that underscores political longevity and sustained public mandate. Mr Modi first assumed office as Chief Minister of Gujarat on October 7, 2001, and continued in the role until May 21, 2014, leading the state for more than 13 years before moving to national politics. He was sworn in as the 14th Prime Minister of India on May 26, 2014, becoming the first non-Congress leader to secure a full majority in the Lok Sabha. He later became the first non-Congress Prime Minister to complete two full terms in office and return for a third consecutive term.

In addition to this milestone, PM Modi has crossed several other significant benchmarks this year, particularly in the digital domain. Earlier this month, he reached 30 million subscribers on his YouTube channel,

strengthening his position as one of the most-followed global leaders on the platform. With this, he currently leads among both serving and former heads of government in terms of subscriber base, remaining well ahead of other prominent international political figures.

In February, Mr Modi also crossed 100 million followers on Instagram, becoming the first serving world leader and politician to achieve the milestone on the platform. Since joining Instagram in 2014, his presence has steadily grown into one of the most active and widely followed accounts among global leaders, reflecting a sustained outreach strategy aimed at engaging audiences both within India and internationally. He is currently at 101 million followers on the social media platform. On X, PM Modi has 106.4 million followers.

**IANS/1134**

**SHUKLA DP-I 22.03.2026**

**DAY PREZ VP PM - BIHAR FOUNDATION DAY**

President Droupadi Murmu, Vice President C P Radhakrishnan and Prime Minister Narendra Modi have extended greetings to the people of Bihar living in the country and abroad on the occasion of Bihar Foundation Day. In a social media post, President Murmu described Bihar as the land of the world's first republic and the birthplace of glorious empires as well as rich cultural and spiritual traditions. She also expressed confidence that the people of the state, with their immense talent and hard work, will play a significant role in the development of Bihar as well as the entire country.

Vice President C P Radhakrishnan said that the historic land, enriched by the glorious heritage of knowledge and culture, has made invaluable contributions to country's legacy and progress. He wished that the state continues to advance on the path of sustained development and prosperity, that the people there lead lives filled with happiness, peace, and abundance.

Furthermore, Prime Minister Narendra Modi said that Bihar, which adds grandeur and divinity to India's heritage, is continuously scripting new chapters of progress. He also expressed confidence that the dedication and capability of the hardworking and energetic people of the state will play a significant role in achieving the vision of a developed Bihar alongside a developed India.

**SAMARTH/ROHAN/0945**

**SUDHIR MP-I 22.03.2026**

**PM - WORLD WATER DAY**

On the occasion of World Water Day, Prime Minister Narendra Modi called upon citizens to reaffirm their commitment to conserve every drop of water and ensure its responsible use. In a social media post, Mr Modi said that water sustains life and shapes the planet's future and urged people to conserve water and use it responsibly. The Prime Minister also appreciated those engaged in sustainable practices, spreading awareness and nurturing a culture of water conservation.

**<><>ROHAN/0803**

**SUDHIR::ANJALI MP-I 22.03.2026**

**KERALAM ELECTIONS**

The submission of nomination papers for the Legislative Assembly election in Kerala will end tomorrow. Candidates in all 140 constituencies are busy filing their nomination papers and engaging in campaign activities. Nomination papers will not be accepted today. The scrutiny of the nomination papers will take place the day after tomorrow.

**Lemi G. Nair/Tvpm/MAIL/0802**

**SUDHIR MP-I 22.03.2026**

**CBI - RELIANCE COMMUNICATIONS CASE**

The Central Bureau of Investigation (CBI) questioned senior executives of the Reliance ADA Group in connection with a major bank fraud case involving thousands of crores of rupees. The case was registered after a complaint by the State Bank of India (SBI) which alleged a fraud of more than 2 thousand 9 hundered crore rupees. According to the investigative agency, the names in FIR includes Reliance Communications Limited, its promoter Anil Dhirubhai Ambani, and others, including unknown public servants. As part of the investigation, the CBI summoned two Group Managing Directors of Reliance ADA Group Gautam Doshi and Sateesh Seth to its headquarters in Delhi. Both appeared before investigators yesterday and were questioned throughout the day. Earlier this week, another Group Managing Director of Reliance ADA Group namely Amitabh Jhunjhunwala was also examined on Wednesday.

**CB/AMAN/0654 HRS**

**SUDHIR MP-I 22.03.2026**

**IMD - WEATHER**

India Meteorological Department (IMD) has forecast thunderstorms accompanied with lightning and gusty winds at isolated places over Sub Himalayan West Bengal and Sikkim today. The Met Department has also predicted similar conditions over Gangetic West Bengal, Nagaland, Manipur, Mizoram and Tripura, Odisha and West Rajasthan for the day. Meanwhile, hot and humid weather conditions are expected over Kerala and Mahe till tomorrow according to the IMD.

**<><>ROHAN/0711HRS**

**SUDHIR MP-I 22.03.2026**

**MORN. GOVT-LPG**

The Government has approved another 20 per cent allocation of commercial LPG to States, which would take overall allocation to 50 per cent including 10 per cent allocation based on ease of doing reforms for PNG expansion. This additional percentage of allocation shall be given on priority to sectors like restaurants, dhabas, hotels, industrial canteens, dairy, subsidised canteens and others run by State or local bodies. In this regard, Secretary, Ministry for Petorleum and Natural Gas Neeraj Mittal has written to Chief Secretaries of all States and UTs saying that this allocation will be applicable from Monday. In the letter, He said that all commercial and industrial LPG consumers will have to register with Oil Marketing Companies-OMCs before they can be eligible to be allotted any commercial LPG from the overall 50 percent allocation.

The government has assured citizens that there is no shortage of petrol, diesel, or LPG, urging people not to panic as it strengthens response measures amid tensions in West Asia. In a statement, the Ministry of Petroleum and Natural Gas said, Domestic LPG Production from refineries has been increased. The Ministry said, City Gas Distribution have been advised to Prioritise PNG Connections for Commercial Establishments.

**<><><> CB/AMAN/0720**

**SUDHIR::ANJALI MP-I 22.03.2026**

**BJP PUDDUCHERRY**

The Bharatiya Janata Party has released its first list of candidates for the Puducherry Legislative Assembly elections, naming nominees for 9 of the 10 seats allotted to it. The list was announced by the BJP central office in Delhi following a high-level meeting presided by party national president Nitin

Nabin. The meeting was attended by Prime Minister Narendra Modi, Defense Minister Rajnath Singh, Home Minister Amit Shah, and all members of the Central Election Committee, according to a press note from Arun Singh, BJP national general secretary.

**BIBIN/PUDDUCHERRY/MAIL/0742**

**SHUKLA DP-II 22.03.2026**

**G7 - IRAN**

The Group of Seven (G7) nations have strongly condemned Iran's attacks on civilians and key infrastructure across multiple countries in West Asia. In a joint statement, G7 Foreign Ministers -- representing Canada, France, Germany, Italy, Japan, UK and US -- along with High Representative of European Union, voiced solidarity with countries affected by the escalation. The statement said the group extends support to its partners in the region in the face of unjustifiable attacks by Iran and its proxies. The G7 nations warned that Iran's actions not only endanger the targeted countries but also pose a broader threat to regional and global security, urging Tehran to immediately halt its military activities. The group also stressed the importance of ensuring the safety of critical maritime routes and global supply chains, particularly in the strategically vital Strait of Hormuz. G7 Foreign Ministers said, they stand ready to take necessary measures to support the global supply of energy, such as the stockpile release decided by International Energy Agency members on March 11. Reiterating long-standing concerns, the G7 said Iran must not be allowed to develop nuclear weapons and called on it to halt its missile programme and regional activities. The grouping stated that Iran "must never obtain" a nuclear weapon and urged it to "halt its ballistic missile program", "end its destabilising activities" in the region and beyond, and "cease the appalling violence and repression against its own people". At the same time, the G7 underlined the right of affected nations to defend themselves against such attacks.

**IANS/1124**